క్లుప్తంగా

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



భిక్కనూరు : విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ భద్రత సూచనలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను భిక్కనూరు మండల కేంద్రంలోని రైతువేదికలో విద్యుత్ ఏడీఏ కిరణ్ చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ సిబ్బంది సూచించిన సలహాలు సూచనలను రైతులు ప్రజలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్, రామలక్ష్మి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



కామారెడ్డి టౌన్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్సెస్సీ ఫలితాల్లో 10 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడే చదువుకునే విద్యార్థులకు తన వంతు సాయం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్, పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చందు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంప ప్రసాద్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ బాలు, నాయకులు పాల్గొన్నారు.

మోదీతోనే నిరుపేదల ఆర్థికాభివృద్ధి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నిరుపేదల అభివృద్ధి కేవలం మోదీ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీపాటిల్ అన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరిగిందన్నారు. కేంద్రంలో మోదీ ఉంటేనే దేశం ఖ్యాతి ప్రపంచస్థాయిలో ఉంటుందన్నారు. ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే గంగారాం, నాయకులు హన్మాండ్లు యాదవ్, మేకల రాములు, మల్లేశ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో ఇష్టారాజ్యం



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయని కూలీలు వాపోతున్నారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో పిల్లలు కూడా కూలీ పనులకు వస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారంటున్నారు. పై అధికారులు కూలీల సంఖ్య పెంచాలని పేర్కొనడంతో కూలీ పనులకు ఎవరొచ్చినా ఏమీ అనట్లేదని పేర్కొంటున్నారు. పనుల్లోకి రాని వారికి కూడా హాజరు వేస్తున్నారని, ఒక్కోసారి రెండు మూడు రోజుల వరకు కూలీ పనులకు రానివాళ్లకు గైర్హాజరు వేయకుండా వదిలేసి వారం చివర్లో హాజరు వేస్తున్నారన్నారు. రోజువారీగా మస్టర్లలో హాజరు నమోదు చేయడం లేదని వారు పేర్కొంటున్నారు. మండలంలోని దేవిసింగ్ తండాలో ఈవారం బుధ, గురు, శుక్రవారాల్లో కూలీకి వచ్చిన కొంతమందికి హాజరు వేసి, రాని వాళ్లకు గైర్హాజరు వేయకుండా అలాగే వదిలేశారు. ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం తగదని గతనెల 24న జిల్లా అదనపు ఉపాధిహామీ గ్రామీణాభివృద్ధి అధికారి వామన్‌రావు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఉపాధి హామీ సిబ్బందిలో ఎలాంటి మార్పు రాలేదని వారు ఆరోపిస్తున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : క్రీడలతో మానసికోల్లాసం ఏర్పడుతుందని ఎస్సై వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రాత్రి వాలీబాల్ సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడాలన్నారు. ప్రభుత్వం క్రీడల కోసం సమ్మర్‌క్యాంప్ ప్రవేశ పెట్టడం క్రీడాకారుల అదృష్టమన్నారు. ఈ క్యాంపు ఈనెల 31వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సంజీవులు, వైస్‌ఎంపీపీ నర్సింలు, మాజీ సర్పంచ్ సంజీవులు, సీనియర్ క్రీడాకారులు స్వామి, సంతోష్, లక్ష్మీకాంత్, ప్రశాంత్, నవీన్ తదితరులున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



షబ్బీర్ అలీకి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఆరెకటిక సంఘం నేతలు

- గరీబోళ్ల అవసరాలను తీరుస్తాం
- ఆగస్ట్ 15లోగా రుణమాఫీ
- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్) : ఆగస్టు 15 లోగా ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని, రుణమాఫీపై రైతులకు పూర్తి స్థాయిలో భరోసానిస్తున్నామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. పంటరుణ మాఫీతో పాటు వానాకాలం పంట సాగు చేసిన రైతులకు ఎకరానికి 500 చొప్పున బోనస్ చెల్లిస్తామన్నారు. శుక్రవారం మహమ్మద్ నగర్ మండలంలోని సింగితం, తెల్గాపూర్, గిర్ని, దూప్‌సింగ్ తండా, ముగ్దుంపూర్, గాలీపూర్, తుంకిపల్లి, బూర్గుల్, గున్కుల్, మహమ్మద్‌నగర్, నర్వ, హసన్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చినట్లుగానే కేంద్రంలో కూడా అధికారంలోకి తీసుకురావాలన్నారు. బీజేపీ ప్రభుత్వం రాముడి పేరు చెబుతూ ప్రజల మభ్యపెట్టాలని చూస్తోందని విమర్శించారు. పదేళ్లు ఎంపీగా ఉన్న బీబీపాటిల్ చేసిందేమీ లేదన్నారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే, బీజేపీకి ఓటు వేసినట్లు అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గరీబోళ్ల పార్టీ అని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, ప్రజా పండరి, లోక్యానాయక్ తదితరులున్నారు.

ఆరెకటికల కార్పొరేషన్‌కు కృషి చేస్తా

కామారెడ్డి టౌన్ : ఆరెకటికల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా ఆరెకటిక సంఘం నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆరెకటికలను అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఆరెకటిక కులస్తులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం రాష్ట్రబాధ్యులు శ్రీనివాస్, జితేందర్, మురళీధర్ అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ షబ్బీర్ అలీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు బాల కిషన్, కోయల్కర్ కన్నయ్య, నాయకులు నర్సింగ్, శ్రీనివాస్, సురేష్, జిల్లాలోని ఆయా మండలాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మళ్లీ బీజేపీదే అధికారం





దోమకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, ఎల్లారెడ్డిలో..

దోమకొండ : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్‌తో కలిసి బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ ఆలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీబీపాటిల్‌ను మెజారిటీతో గెలపించాలన్నారు. దేశంలో తిరిగి బీజేపీ అధికారంలోని వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గంగారెడ్డి, మండల ఇంచార్జి కుంట లక్ష్మారెడ్డి మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి, మండల నాయకులు రవీందర్‌రెడ్డి, చింతల రాజేష్, నరేందర్‌రెడ్డి, కంది మనోజ్ తదితరులున్నారు.

కార్నర్ మీటింగ్‌లను సక్సెస్ చేయాలి

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించే బీజేపీ కార్నర్ మీటింగ్‌లను సక్సెస్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎల్లారెడ్డిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు సదాశివనగర్‌లో, 11 గంటలకు గాంధారిలో, 12 గంటలకు తాడ్వాయిలో, మధ్యాహ్నం ఒంటి గంటకు లింగంపేటలో, సాయంత్రం 5 గంటలకు నాగిరెడ్డిపేటలో, రాత్రి 7 గంటలకు ఎల్లారెడ్డి గాంధీచౌక్‌లో కార్నర్ మీటింట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బీజేపీ నాయకులు మాజీ మంత్రి నేరెళ్ళ ఆంజనేయులు, బాలకిషన్, సతీష్ తదితరులున్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : దేశ అభివృద్ధి కావాలంటే మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధన మంత్రిని చేయాలని బీజేపీ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు నాయకులు గడపగడపకు తీరుగుతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అశోక్, కృష్ణ పంతులు, తనజీ, నవీన్ గౌడ్, క్రాంతి పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, యాదగిరి, రమేష్‌రావు, కిషన్‌రావు, దత్తు, రాజు, స్వామి, జగంరెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్): మండలంలోని కారేగాం, గొద్మేగాం గ్రామాలలో బీజేపీ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీబీపాటిల్‌ను గెలిపించాలని కోరరు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు అభినయ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్ల శివ, నాయకులు తదితరులున్నారు.

వృథాగా మిషన్ భగీరథ నీరు



మద్నూర్(జుక్కల్) : మండలంలోని మేనూర్ సమీపంలో మిషన్ భగీరథ నీరు లీకై వృథాగా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు వృథా కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ పిట్లం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో కంటి వైద్యాధికారి భాస్కర్ రెడ్డి 70 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, కాశీరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాడ్కోల్‌లో..



బాన్సువాడ రూరల్ : మండలంలోని తాడ్కోల్ గ్రామంలో శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికల్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో భాగంగా డాక్టర్ విక్రమ్ దీర్ఘకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వైద్య పరీక్షలు చేశారు. వైద్య సిబ్బంది దస్తీరాం, తిరుమల్లేశ్, రామచందర్, కల్పన, జ్యోతి మీనా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



కాంగ్రెస్‌లో చేరుతున్న భిక్కనూరు నాయకులు



నిజాంసాగర్‌లోని తుంకిపల్లిలో..

జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో గురువారం భారీగా చేరికలు జరిగాయి. బీజేపీ, బీఆర్‌ఎస్ నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సమక్షంలో పార్టీలో చేరారు.



ఎల్లారెడ్డిలో..



బీబీపేటలో..



రామారెడ్డిలో..

ఆధ్యాత్మికం

శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శబరిమాత ప్రతిమ, దివ్యసమాధి, పాదుకలను రకరకాల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిరాంరెడ్డి, సూర్యం, బాపురావు, రాంచందర్‌రావు తదితరులున్నారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం





ఎల్లారెడ్డిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు, భిక్కనూరులో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): జహీరాబాద్ గడ్డ... కాంగ్రెస్ పార్టీ అడ్డ అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని 12 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, జెడ్పీటీసీ ఉషాగౌడ్, మండల, పట్టణ అధ్యక్షులు సాయిబాబా, వినోద్‌గౌడ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని వైద్యులు డాక్టర్ నాగేశ్వర్‌రావు శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా, గోపాల్, గయాజుద్దీన్ తదితరులున్నారు.

ప్రతిహామీని నిలబెట్టుకుంటాం

భిక్కనూరు : ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకుంటామని బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్ అన్నారు. శుక్రవారం ఆయన భిక్కనూరు మండల కేంద్రంలోని కొత్తపేటలో జహీరాబాద్ ఎంపీ స్థానానికి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్ తరపున నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. వెంట యువజన కాంగ్రెస్ నేతలు పసుల అంజనేయులు, చైతన్య, సందీప్, బత్తుల భాగులు, ఇస్సానిపేట రాజు, చింటు తతితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోరారు. తాడ్వాయి మండల కేంద్రంతో పాటు ఎర్రాపహాడ్, సోమారం చందాపూర్, సంగోజీవాడి, సంతాయిపేట్, ఎండ్రియాల్, కృష్ణాజీవాడి, తదితర గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ రవి, ఎంపీటీసీ జలంధర్ రెడ్డి తదితరులున్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : లింగంపేట మండల కేంద్రంలో చేతి గుర్తుకు ఓటేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి సంతోష్‌రెడ్డి అభ్యర్థించారు. ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ నాయకుడు ఎంపీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, దశరత్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి రఫీక్, రాష్ట్ర నాయకుడు ఫతియోద్దీన్, జొన్నల రాజు, ఇమామ్ తదితరులున్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలోనే రెండులక్షల రుణమాఫీ చేస్తుందని ఆ పార్టీ బోర్లం గ్రామ అధ్యక్షులు గడ్డం సతీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన బోర్లం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే సబ్బండ వర్గాలకు రాజ్యాంగం ప్రకారం న్యాయం జరుగుతుందని పార్టీ నాయకులు గొబ్బూరు జనార్ధన్ రెడ్డి అన్నారు.

ఉత్తమ విద్యార్థికి సన్మానం



భిక్కనూరు : ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థి పెద్దోళ్ల రేశ్వంత్‌రెడ్డిని మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన శివసాయి వృద్దుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇంటర్ రేశ్వంత్‌రెడ్డి 985 మార్కులు సాధించాడు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, శివసాయి వృద్దుల సంఘం అధ్యక్షుడు మద్ది చిన్న రాజిరెడ్డి, ప్రతినిదులు మోహన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, తక్కళ్ల రాజిరెడ్డి తదితరులున్నారు.

వరిగడ్డిని వృథా చేయవద్దు



భిక్కనూరు : రైతులు తాము పండించిన వరి గడ్డిని వృథా చేయవద్దని సిద్ధరామేశ్వరాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ అందె మహేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామలకు చెందిన రైతులు ఆలయానికి వచ్చి కోడెలకు గడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి గడ్డిని ఆలయానికి వచ్చి అందజేయాలని కోరారు.

బీఆర్‌ఎస్‌తోనే పేదలకు న్యాయం





కామారెడ్డి పట్టణంలోని 46వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, నర్వలో..

కామారెడ్డి టౌన్ : జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 46, 47 వార్డుల్లో ఇంటింటా బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. వాల్‌పోస్టర్లను అతికించి, కరపత్రాలను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు. బీఆర్‌ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, నాయకులు పుట్ట అశోక్, జంగిటి బాలరాజ్, కోత్మీర్‌కార్ విజయ్ పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని ఉమ్మడి మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ కోరారు. శుక్రవారం మహమ్మద్ నగర్ మండలంలోని హసన్‌పల్లి, నర్వ, గున్కుల్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజీద్ అలీ, సీడీసీ మాజీ చైర్మన్ గంగారెడ్డి తదితరులున్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : బాన్సువాడలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 10, 11, 12 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నేడు బాన్సువాడ పట్టణంలో బీఆర్‌ఎస్ రోడ్ షో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, జుబేర్, కౌన్సిలర్లు గడుమల లింగం, నర్సగొండ తదితరులు ఉన్నారు.

బీబీపేటలో..

బీబీపేట : బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఉదయం పూట జరుగుతున్న ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి కూలీలను బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేంకుమార్, ఎంపీటీసీ భూమేశ్, నర్సింలు, గంగాధర్, రాజయ్య పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : జహీరాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు ఖాయమని నాగిరెడ్డిపేట జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వదల్పర్తి, పోచారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులున్నారు.

అన్నాసాగర్‌లో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని అన్నాసాగర్, ఆజామాబాద్ గ్రామాలలో బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, సతీష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సంక్షిప్తం

ఓటరు స్లిప్పులు పంపిణీ

బిచ్కుంద(జుక్కల్) : పార్లమెంటు ఎన్నికల్లో బాగంగా ఓటరులకు ఓటు స్లిప్పు మండలంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తున్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి పోలింగ్ బూత్‌ల వారిగా ఓటరులకు స్లిప్పులు అందజేస్తున్నారు. పోలింగ్ రోజున స్లిప్పులు, ఆధార్‌కార్డు ప్రభుత్వం జారీ చేసిన ఇతర గుర్తిపు కార్డును వెంట తీసుకెళ్లి ఓటు వేయాలని ఓటరులకు సూచిస్తున్నారు. చిరునామాలు మారిన వారు బీఎల్‌వోలను సంప్రదిస్తే ఓటు స్లిప్పులు అందిస్తున్నారు.

డీసీఎంఎస్ చైర్మన్‌కు సన్మానం

బీబీపేట: ఇటీవల డీసీఎంఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏదుల్ల ఇంద్రసేనారెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ గాడి లింగం, కాంగ్రెస్ నాయకులు బీబీపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుతారి రమేష్, భూమాగౌడ్, వినోద్, ఆసీఫ్, సత్తయ్య తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పదేళ్లలో ఎంపీ బీబీ పాటిల్ చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పని చేస్తే భారీ మెజారిటీతో గెలుస్తామన్నారు. ఇందుకోసం నేను కూడా బూత్ అధ్యక్షుడిగా పని చేస్తున్నామని అన్నారు. నన్ను స్థానికుడిని కాదని, పలుమార్లు అన్నారని, కాని నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోనే భూమి కొనుగోలు చేశానని, ఇల్లు కడతానని, రాత్రింబవళ్లు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నందు రెడ్డి, ఏఐసీసీ మెంబర్ గిరిజా, నాయకులు దివిటి శ్రీనివాస్ యాదవ్, కిషోర్‌యాదవ్, శివ ప్రసాద్, చంటి, సాయాగౌడ్, అరిగె సాయిలు, యూసూఫ్, నారాగౌడ్, లింగం బీర్కూర్ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చేతి సంచుల పంపిణీ



కామారెడ్డి అర్బన్ : ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షుడు పోలబోయిన సత్యం అన్నారు. శుక్రవారం స్థానిక సీఎస్ఐ చర్చి మైదానం కూరగాయల మార్కెట్ వద్ద 200 చేనేత చేతి సంచులను పంపిణీ చేశారు. మార్కెట్‌కు వచ్చినపుడు ఇంటి నుంచి చేతి సంచి తెచ్చుకుంటే ప్లాస్టిక్ సమస్య దూరమవుతుందన్నారు.కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పి రాజనర్సింహారెడ్డి, కోశాధికారి సుధాకర్, బాలరాజు, నాగభూషణం తదితరులున్నారు.